# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము

నెం. E3/122( 02 )/2024-DPTO-NDL

నంద్యాల, తేది. 06-3-2024.

## టెండరు ప్రకటన

నంద్యాల జిల్లా నందు ఈ క్రింద కనపరచిన డిపోలలో వివిధ కాంట్రాక్టు పనులు అనగా బస్ స్టేషన్ నందు అనౌన్స్ మెంట్ సిస్టం, అనౌన్సరు విధులు & విచారణ కేంద్రము నందు విధులు నిర్వహించుట/ఓ.పి.ఆర్.యస్. కౌంటర్ నిర్వహణ/బస్సు స్టేషన్ ఆవరణ & ప్లాట్ ఫారములు శుభ్రపరచుట/సి.క్లాస్ బస్సు స్టేషన్ ఆవరణ & ప్లాట్ ఫారములు శుభ్రపరచుట/బస్ స్టేషన్లలో మరుగు దొడ్ల నిర్వహణ, తదితర పనులు OUTSOURCING ప్రాతిపదికన చేపట్టుటకు అనుభవం, ఆసక్తి గల సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్స్, P.F. కోడ్ కలిగిన కాంట్రాక్టర్లు, మానవ వనరుల ఏజెన్సీ/సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించ బడుచున్నవి. పని వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

1, నంద్యాల బస్ స్టేషన్ నందు అనౌన్స్ మెంట్ సిస్టం అనౌన్సరు విధులు మరియు విచారణ కేంద్రము నందు విధులు నిర్వహించుట.

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ | కావలసిన పనివారాల సంఖ్య (unskilled) | కాంట్రాక్టు విలువ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|
| 1 | నంద్యాల | 5 | 70627.00 | 50,000/- | 885-00 |

పైన తెలుపబడిన బస్ స్టేషన్ నందు అనౌన్స్ మెంట్ సిస్టం/అనౌన్సరు విధులు మరియు విచారణ కేంద్రము లో విధులు నిర్వహించుట మొదలగునవి. వీటికి సంబంధించి టెండరులో పేర్కొనిన విధంగా టెండరుదారుడు పనివారలను ఏర్పాటు చేయవలెను. ఈ టెండరులకు సంబంధించి టెండర్ల ఎంపికకు ఒక వేళ ఒకరి కన్నా ఎక్కువ మంది సమానమైన రుసుము ప్రతిపాదించి ఉంటే, టెండరు ఎంపిక లాటరి ద్వారా నిర్ణయించబడును. బస్సు స్టేషన్ అనౌన్స్ మెంట్ సిస్టం కాంట్రాక్టు పొందిన వ్యక్తి ఒక నెల remuneration ను సెక్యూరిటీ డిపాజిట్ గా సంస్థకు చెల్లించవలెను. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి. టెండర్ల ఎంపికకు సంబంధించి ఇతర నియమ నిబంధనలు సమానమైనప్పటికి, పి.ఎఫ్, ఇ.యస్.ఐ. మరియు జి.ఎస్.టి కోడ్ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

## 2. O.P.R.S.(Online Passengers Reservation System inside Bus Stations)

| క్రమ సంఖ్య | డిపో | బస్ స్టేషన్–OPRS కౌంటర్ | ధరావత్తు (EMD) | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|
| 1 | డోన్ | డోన్ | 5,000-00 | 885-00 |
| 2 | నందికొట్కూరు | నందికొట్కూరు | 5,000-00 | 885-00 |

పైన తెలుపబడిన బస్ స్టేషన్ల యందు OPRS కౌంటర్ నిర్వహించుటకు ఖాళీ స్థలము చూపబడును మరియు సంస్థకు చెల్లించే అద్దె (Licence Fee) ఎవరు ఎక్కువగా చెల్లించుదురో, వారిని టెండరు కమిటివారి చర్చలకు లోబడి ఎన్నిక చేయబడును. ఇతర నియమ నిబంధనలు టెండరు షెడ్యూల్ నందు తెలియజేయబడినవి.

## 3. బస్ స్టేషన్ ఆవరణ మరియు ప్లాట్ ఫారములు ఊడ్చుట మరియు శుభ్రపరచుట

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ | కావలసిన పనివారాల సంఖ్య (unskilled) | కాంట్రాక్టు విలువ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|
| 1 | డోన్ | 4 | 56500-00 | 50,000-00 | 885-00 |
| 2 | నందికోట్కూరు | 5 | 70625-00 | 50,000-00 | 885-00 |
| 3 | నంద్యాల | 15 | 211875-00 | 1,00,000-00 | 885-00 |
| 4 | కోయిలకుంట్ల | 4 | 56500-00 | 50,000-00 | 885-00 |

పైన తెలుపబడిన డిపోల యందు బస్సు స్టేషన్ ఆవరణ మరియు బస్సు స్టేషన్ ప్లాట్ ఫారంలు ఊడ్చి శుభ్రపరుచు విధులు నిర్వహించుట మొదలగునవి. వీటికి సంబంధించి టెండరులో పేర్కొనిన విధంగా టెండరు దారుడు పనివారలను ఏర్పాటు చేయవలెను. ఈ టెండరులకు సంబంధించి టెండర్ల ఎంపికకు ఒక వేళ, సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్లు ఒకరి కన్నా ఎక్కువ మంది సమానమైన రుసుము ప్రతిపాదించి ఉంటే, టెండరు ఎంపిక లాటరి ద్వారా నిర్ణయించబడును. బస్సు స్టేషన్ స్వీపింగ్ కాంట్రాక్టు పొందిన వ్యక్తి 3 నెలల remunerationను సెక్యూరిటీ డిపాజిట్ గా సంస్థకు చెల్లించవలెను. నంద్యాల, డోన్ బస్ స్టేషన్ పనులకు సంభందించి, గౌరవనీయ కోర్టు (W.P). నిభందనలకు లోబడి ఉండును. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి.

## 4. సి.క్లాస్ బస్ స్టేషన్ల ఆవరణ,ప్లాట్ ఫారములు ఊడ్చుట/శుభ్ర పరచుట మరియు మరుగుదొడ్ల నిర్వహణ

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|
| 1 | ప్యాపిలి | 10,000-00 | 295-00 |
| 2 | బెతంచెర్ల | 10,000-00 | 295-00 |
| 3. | కొలిమిగుండ్ల | 10,000-00 | 295-00 |
| 4. | గడివేముల | 10,000-00 | 295-00 |
| 5. | సుండిపెంట | 10,000-00 | 295-00 |

పైన తెలుపబడిన "C" క్లాసు బస్ స్టేషన్లకు సంబంధించి, బస్సు స్టేషన్ ఆవరణ మరియు బస్సు స్టేషన్ ప్లాట్ ఫారంలు ఊడ్చి శుభ్రపరచుట మరియు మరుగుదొడ్ల నిర్వహణ కొరకు, సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్లు/వ్యక్తులు పాల్గొనవచ్చును. **"ఎవరికీ ఎవరు చెల్లింపు లేని విధానములో"** (No payment on either side basis) టెండరు వేయు వారికి, టెండరు నియమ నిబంధనల ప్రకారము, కమిటి నిర్ణయము మేరకు టెండరు కేటాయించబడును. బస్సు స్టేషన్ నందు మరుగు దొడ్ల నిర్వహణ కాంట్రాక్టు పొందిన టెండరు దారుడు మరుగుదొడ్లు ఉపయోగించుకొను వారి నుండి ఒక్కరి నుండి రూ.2/- యూజర్ చార్జీలు వసూలు చేసుకోవచ్చును. మరుగుదొడ్ల నిర్వహణ వాటితో పాటు బస్సు స్టేషన్ యందు ఉన్న ఓపెన్ యురినల్స్ మరియు స్వచ్ఛభారత్ యురినల్స్ కూడా శుభ్రం చేయవలెను. ఓపెన్ యురినల్స్ మరియు స్వచ్ఛభారత్ యురినల్స్ కు సంబదించి ప్రయాణీకుల నుండి ఎలాంటి రుసుము తీసుకోకూడదు మరియు సంస్థ కూడా ఎలాంటి రుసుము చెల్లించదు. సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్లు/వ్యక్తులు, స్థానికులు మరియు స్థానిక జిల్లా పరిధిలో రిజిస్టరు కాబడిన వారు టెండర్లలో పాల్గొనుటకు అర్హులు. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి.

## 5. బస్ స్టేషన్ యందు మరుగు దొడ్ల నిర్వహణ.

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|
| 1. | నందికొట్కూరు | 50,000-00 | 885-00 |
| 2. | డోన్ | 50,000-00 | 885-00 |

పైన తెలుపబడిన బస్ స్టేషన్ల యందు మరుగుదొడ్ల నిర్వహణ కొరకు, సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ లు మాత్రమె పాల్గొనవలెను. మరుగుదొడ్ల నిర్వహణకై, ఎవరైతే ఎక్కువ పారితోషికము చెల్లించుటకు సమ్మతితో, టెండరు వేయువారికి, టెండరు నియమనిబంధనల ప్రకారము, కమిటి నిర్ణయము మేరకు,టెండరు కేటాయించబడును. బస్సు స్టేషన్ నందు మరుగు దొడ్ల నిర్వహణ కాంట్రాక్టు పొందిన టెండరు దారుడు మరుగుదొడ్లు ఉపయోగించుకొను వారు అనగా ఒక్కరి నుండి రూ.3/- యూజర్ చార్జీలు చొప్పున వసూలు చేసుకోవచ్చును. మరుగు దోడ్ల నిర్వహణ వాటితో పాటు బస్సు స్టేషన్ యందు ఉన్న ఓపెన్ యురినల్స్ మరియు స్వచ్ఛభారత్ యురినల్స్ ను కూడా శుభ్రం చేయవలెను. ఓపెన్ యురినల్స్ మరియు స్వచ్ఛభారత్ యురినల్స్ కు సంభందించి సంభందించి ప్రయాణీకుల నుండి ఎలాంటి రుసుము తీసుకోకూడదు మరియు సంస్థ కూడా ఎలాంటి రుసుము చెల్లించదు. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి. (టాయిలెట్ టెండర్స్ నకు 6 నెలల లైసెన్స్ ఫీజు సెక్యూరిటీ డిపాజిట్ గా సంస్థ కు చెల్లించవలెను)

## 6. కెమికల్ వాషింగ్ పనులు- (ఎ.సి. బస్సులు/సూపర్ లగ్జరి/అల్ట్రాడీలక్స్ బస్సుల యందు)

నంద్యాల రీజియన్ నందు ఈ క్రింది తెలిపిన డిపోలలో గల ఎ.సి./సూపర్ లక్సరి/అల్ట్రా డీలక్స్ బస్సుల యందు సీట్లకు ప్రతి నెలా కెమికల్ వాషింగ్ చేయుటకు, డిపో వారిగా టెండర్లు పిలవడమైనది.

| క్రమ సంఖ్య | డిపోలు | ఎ.సి. బస్సుల సంఖ్య | సూపర్ లక్సరీ బస్సుల సంఖ్య | అల్ట్రా డీలక్స్ బస్సుల సంఖ్య | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|---|
| 1. | డోన్ డిపో | 0 | 9 | 0 | 25,000/- | 885-00 |
| 2. | నందికొట్కూరు డిపో | 0 | 8 | 1 | 25,000/- | 885-00 |

కెమికల్ వాషింగ్ చేయుటకు నెలకు ఒక్క బస్సునకు ఎవరైతే అతి తక్కువ పారితోషికము (monthly remuneration) పై పని చేయుటకు అంగీకరిస్తారో వారిని టెండరు కమిటి వారి చర్చలకు లోబడి ఎన్నిక చేయబడును. ప్రస్తుతము పైన తెలిపిన డిపోలలో, బస్సుల సంఖ్య తెలుపడమైనది. బస్సుల సంఖ్య పెరగ వచ్చును లేదా తగ్గ వచ్చును. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందు పరుచబడినవి.

## షరతులు

1. పైన తెలిపిన పనులకు విడివిడిగా టెండర్లు సమర్పించవలెను.
2. టెండర్ల ఎంపిక కు సంబంధించి ఇతర నియమ నిబంధనలు సమానమైనప్పటికి, పి.ఎఫ్,ఇ.యస్.ఐ మరియు జి.స్.టి కోడ్ కలిగి ఉండవలెను.
3. పైన తెలుపబడిన పనులను సంస్థ నియమ నిబంధనల మేరకు తెలిపిన విధముగా చేయవలెను.
4. టెండరు ప్రకటన క్రమసంఖ్య 1 మరియు 3 లకు సంబంధించి భవిష్యత్తులో పని వారల సంఖ్య పెరుగవచ్చును లేదా తగ్గవచ్చును. అప్పటి అవసరములకు అనుగుణంగా పనివారలను సమకూర్చవలెను.
5. టెండరు ప్రకటన క్రమసంఖ్య 6 నకు సంబంధించి భవిష్యత్తులో బస్సుల సంఖ్య పెరుగవచ్చును లేదా తగ్గవచ్చును. అప్పటి అవసరములకు అనుగుణంగా పనివారలను సమకూర్చవలెను.
6. నియమ నిబంధనలతో కూడిన టెండరు ఫారములను ఆయా డిపో మేనేజరు వారి కార్యాలయములలో, పైన తెలిపిన మొత్తములను చెల్లించి, **తేది. 07-03-2024 నుండి తేది. 19-03-2024** వరకు అన్ని పనిదినములలో ఉదయము 10.30 నుండి సాయంత్రము 05.00 గంటల వరకు పొందవచ్చును.
7. అన్ని విధముల పూర్తి చేసిన సీల్డ్ టెండరు ఫారములను జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, నంద్యాల నందు ఉంచబడిన టెండరు బాక్స్ నందు **తేది. 20-03-2024,** మధ్యహ్నం 2 గంటలలోపు వేయాలి. టెండరుదారుల సీల్డ్ టెండర్లను అదే రోజు అనగా **తేది. 20-03-2024 (బుధవారము),** మధ్యహ్నం 3 గంటలకు టెండరుదారుల సమక్షమున తెరువబడును.
8. పైన తెలిపిన పనుల వివరములు ఇతర సమాచారము కొరకు టెండరు ఫారము వేయుటకు ముందుగా, సంబంధిత డిపో మేనేజర్ వారిని సంప్ర దించగలరు.
9. ఎ.పి.యస్.ఆర్.టి.సి. ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు టెండర్లలో పాల్గొనుటకు అనర్హులు.
10. పై టెండరు/టెండర్లనును ఎలాంటి కారణము తెలుపకనే రద్దు చేయుటకు, జిల్లా టెండరు కమిటి వారికి అధికారము కలదు. దీని పై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరములకు తావు లేదు.

**జిల్లా ప్రజా రవాణా అధికారి,**

**నంద్యాల**